## క్లుప్తంగా

### సన్మానం



నర్సంపేట : నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన సీఐ రఘుపతిరెడ్డి పట్టణానికి చెందిన వేమనరెడ్డి సంఘం నాయకులు శాలువాతో శనివారం సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చింతల కమలాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు వీరమల్ల మాధవరెడ్డి, బైరి తిరుపతిరెడ్డి, విజేందర్‌రెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, గోలి శ్రీనివాస్‌రెడ్డి, వీరమల్ల సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**జవాన్‌కు..**



పర్వతగిరి : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొని సెలవుల సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన మండలంలోని దూప తండాకు చెందిన భానోతు మోహన్‌ను ఆయన నివాసంలో మాజీ సర్పంచ్ ధరంసోత్ జాంరి, స్థానిక నాయకులు శనివారం శాలువాతో సన్మానించారు. సెలవుల్లో ఉన్న సమయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వెంటనే విధుల్లో చేరి యుద్ధ అనంతరం సెలవుల్లో ఇంటికి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ధరంసోత్ దుల్య, యాకూబ్, రమేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు భిక్షపతి

పర్వతగిరి : బీజేపీ మండల కమిటీని మండల అధ్యక్షుడు చీమల భిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా బత్తిని దేవేందర్, జాటోతు రవినాయక్, ఉపాధ్యక్షులుగా తౌర్రి లక్ష్మణ్ యాదవ్, ఆడెపు ప్రభాకర్, పాయిలి యాకయ్య, ఆకుతోట దివ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్, సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి, గొల్లపల్లి సంతోశ్, బొట్ల మధు, అసవత్ శ్రీనివాస్, చీమల చంద్రయ్య, గోనె సంపత్, తదితరులు పాల్గొన్నారు.

### నివాళి



దుగ్గొండి : సీనియర్ జర్నలిస్టు బైగాని వీరస్వామి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, మోకుదెబ్బ రాష్ట్ర నాయకుడు అనంతుల రమేశ్ తదితరులు శనివారం నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని స్వప్న పరామర్శించి రూ. 25 వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నేదురు రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, కాట్ల భద్రయ్య, సుకినె రాజేశ్వర్‌రావు, రాజా సాహెబ్, కుసుంబ బాబూరావు, శానబోయిన రాజ్‌కుమార్, తోకల నర్సింహారెడ్డి, పల్లాటి జైపాల్ రెడ్డి, శంకేషి కమలాకర్ తదితరులున్నారు.

### గీత కార్మికుడికి గాయాలు

పర్వతగిరి : మండలంలోని జమలాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు దుద్దు సంపత్ శనివారం తాటిచెట్టు మీద నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. కులవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కిన ఆయన ప్రమాదవశాత్తు జారి పడిపోగా కాలు, నడుము విరిగాయి. ఆయన్ను గీత కార్మికులు, కుటుంబీకులు వరంగల్‌లోని ఆస్పత్రికి తరలించారు. సంపత్‌కు ప్రభుత్వమే వైద్యం చేయించడంతోపాటు బాధిత కుటుంబానికి సాయం అందించి ఆదుకోవాలని స్థానిక గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బాల్య మల్లేషం, తెలంగాణ గౌడ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల్య వెంకట్‌రాజ్, తదతరులు కోరారు.

### పరామర్శ

పర్వతగిరి : మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ షబ్బీర్ పాషాను అతడి తండ్రి షేక్ నూరొద్దీన్ ఇటీవల మృతి చెందిన క్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ భానోతు సింగ్‌లాల్ శనివారం పరామర్శించారు. తొలుత నూరొద్దీన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్, యాకయ్య, లక్ష్మణ్, సాబీర్, పాషా, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

# గుంతల్లో నడకా.. నరకప్రాయమే

- రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం
- రాత్రివేళల్లో ప్రమాదాలు



రోడ్డుపై ఇరువైపులా ఏర్పడిన భారీ గుంతల్లో చేరిన వర్షపు నీరు

ఖానాపురం : మండలంలోని ఖానాపురం నుంచి పెద్దమ్మగడ్డ వరకు రోడ్డు గుంతలమయం కావడంతో నడక సైతం నరకప్రాయమే అవుతోందని ప్రజలు వాపోతున్నారు. గత బీఆర్‌ఎస్ హయాంలో మంజూరైన నిధులను అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్న అపవాదు ఉంది. రాత్రి వేళల్లో వాహనదార్లు ప్రమాదాల బారిన పడుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మండలంలోని ఖానాపురం శివారు నుంచి పెద్దమ్మగడ్డ మీదుగా మనుబోతులగడ్డ, బండమీది మామిడితండాలకు రోజూ రైతులు, విద్యార్థులు, వ్యాపారస్తులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో ఖానాపురం శివారు నుంచి పెద్దమ్మగడ్డ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేరకు రోడ్డు పూర్తిగా గుంతలమయం అయ్యింది. ఈ రోడ్డు మీదుగా రైతులు ఎడ్లబండ్లపై వ్యవసాయ భూములకు వెళ్లి రావడంతోపాటు ఎరువులు, పురుగు మందులు తీసుకెళ్లాల్సి ఉంటుంది. అలాగే పంట పొలాల నుంచి ధాన్యం, ఇతర ఉత్పత్తులు ఇళ్లకు చేర్చుకోవాల్సిందే.

**మంజూరైన నిధులు రద్దు**

దశాబ్దాల క్రితం వేసిన సింగిల్ రోడ్డు గుంతలమయం కావడంతో సుదీర్ఘ ప్రయత్నాల ఫలితంగా గత బీఆర్‌ఎస్ పాలనలో ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేసింది. అధికారుల నిర్లక్ష్యం, ఇతర కారణాలతోపాటు ఎన్నికలు రావడంతో రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు మొదలవుతాయని ప్రజలు ఆశించారు. సంవత్సరం గడచినా రోడ్డు పనులు మొదలు పెట్టకపోవడంతో ఆరా తీయగా ప్రభుత్వం నిధులు రద్దు చేసిందని తెలిసి ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు.

**ఎమ్మెల్యే, అధికారులు చొరవ చూపాలి**

రాత్రివేళల్లో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్న దుస్థితి నెలకొంది. ఖానాపురం నుంచి పెద్దమ్మగడ్డ వరకున్న సుమారు రెండు కిలోమీటర్ల దూరం రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మాధవరెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో రోడ్డుపై బురద చేరిన క్రమంలో సత్వరమే రోడ్డుపై గుంతలు పూడ్చి శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

**తక్షణమే గుంతలు పూడ్చాలి**

రోడ్డుపై గుంతలను తక్షణమే పూడ్చాలి. ప్రతిరోజూ రాత్రివేళల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రైతులు ఎరువులు, పురుగు మందులు తెచ్చుకోవడానికి మండల కేంద్రానికి వచ్చిపోవాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉంది. విద్యార్థులు స్కూళ్లకు, ప్రభుత్వ కార్యాలయాలకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలం మొదలవకముందే గుంతలు పూడ్చితే కొంత మేలు. సత్వరమే రోడ్డు నిర్మాణానికి కార్యాచరణ చేపట్టాలి.

– ఆబోతు అశోక్, మనుబోతులగడ్డ

**నివేదికలు పంపించాం**

ఖానాపురం నుంచి పెద్దమ్మగడ్డ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించాము. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన విషయం వాస్తవమే. పలు కారణాలతో పనులు ప్రారంభం కాకపోవడంతో నిధులు రద్దు అయ్యాయి. మరోసారి నిధులు మంజూరు చేసి టెండరు ప్రక్రియ, ఇతర పనులు చేపట్టాల్సి ఉంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.

– మణితేజరెడ్డి, ఏఈ, పీఆర్ శాఖ, ఖానాపురం

## ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి ప్రాధాన్యం

- ఎంఈఓ రాము



పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ రాము

సంగెం : ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి రాష్ట్ర విద్యాశాఖ ప్రాధాన్యత ఇస్తోందని మండల విద్యాధికారి (ఎంఈఓ) రాము తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను శనివారం ఆయన మోడల్ స్కూల్, ఎంజేపీ బాధ్యులకు అందజేసి మాట్లాడారు. స్కూళ్లు తెరుచుకునే మొదటి రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని సూచించారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో ఉత్సాహం నింపాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే నాణ్యమైన, నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అందించడంతోపాటు భవిష్యత్ పట్ల అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు మొగిలి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి 3న ధర్నా

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి




వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కృష్ణారెడ్డి, నాయకులు

దుగ్గొండి : రైతుల సమస్యల పరిష్కార దిశగా ఈనెల 3న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి తెలిపారు. ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను మండలంలోని గిర్నిబావిలో శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రైతుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి తదనంతరం రూ.12 వేల తగ్గిస్తూ ప్రకటించిందని, ఖరీఫ్‌లో సాయం అందించకుండా రబీలో అరకొరగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని చెప్పారు. రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకునేలా రైతులకు రైతు భరోసా డబ్బులు ఉపయోగపడేవని తెలిపారు. ప్రభుత్వం వెంటనే రైతులందరికీ రైతు భరోసా డబ్బులు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొంగర నర్సింహస్వామి, గొర్రె సంజీవ రెడ్డి, బీరం శ్రీనివాసరెడ్డి, అక్కపెల్లి సుధాకర్, చెలుపూరి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ అభివృద్ధిలో విఫలం

- ఏఐయూకేఎస్ సహాయ కార్యదర్శి చంద్రన్న



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రన్న

నర్సంపేట రూరల్ : వ్యవసాయ రంగ అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) రాష్ట్ర రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్న తెలిపారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరంలో కత్తుల కొమురయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన సంఘం డివిజన్ ప్రథమ మహాసభకు చంద్రన్న అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టేలా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. రైతులు వందలాది రకాల పంటలు పండిస్తుండగా కేవలం 14 రకాల పంటలకే నామమాత్రపు మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకోవడం ప్రభుత్వ మోసపూరిత విధానానికి నిదర్శనమని చెప్పారు. ధాన్యాన్ని సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో వర్షాలకు రైతులు నష్టపోయారని తెలిపారు.

**డివిజన్ కమిటీ ఎన్నిక**

ఏఐయూకేఎస్ డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కత్తుల కొమురయ్య, ఉపాధ్యక్షుడుగా దార లింగన్న, ప్రధాన కార్యదర్శిగా గట్టికొప్పుల రవి, సహాయ కార్యదర్శిగా మల్లేశ్, కోశాధికారిగా బాబురావు, సభ్యులుగా చొప్పరి పైడి, గనిపాక సుధాకర్, సింగనబోయిన కట్టయ్య, కోళ్ల రాజు ఎన్నికయ్యారు. మహాసభలో నాయకులు గోపాల్, సమ్మన్న, రాధ, కొమ్మాలు, మంజుల, స్వప్న, రాధిక, సంజీవ, తిరుపతి, నర్సయ్య, వెంకన్న, రాజు, మల్లయ్య, కొమురయ్య, ఓంప్రకాశ్, శివలింగం, జంపయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

### ‘మతోన్మాదులతో ప్రమాదం’

ఖిలా వరంగల్ : మతోన్మాదులతో దేశానికి ప్రమాదమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. వరంగల్‌లోని తమ్మెర భవన్‌లో శనివారం నిర్వహించిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో ప్రజాసమస్యలు పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలను సీపీఐ నిర్వహించిందని చెప్పారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ జూలై 30, 31 వరంగల్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శులు ఎస్‌కే బాషుమియా, ప్రసాద్, గన్నారపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### పాడి ఆవులు పట్టివేత

ఖిలా వరంగల్ : పాడి ఆవులను తరలిస్తున్న వాహనాన్ని శనివారం వరంగల్ లేబర్ కాలనీ ఏరియాలో మిల్స్‌కాలనీ పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. మూడు ఆవులతో పాటు వాటిని వాహనంలో తరలిస్తున్న సిద్దిపేటకు చెందిన ఇద్దరు, కరీమాబాద్ చెందిన ఒకరిని అదుపులోకి తీసుకోగా ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై చెప్పారు.

### నరేశ్‌కు డాక్టరేట్

కేయూ క్యాంపస్ : కేయూ పొలిటికల్ సైన్స్ విభాగం పరిశోధకుడు తాళ్లపెల్లి నరేశ్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ‘స్టేట్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్–ఏ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్’ అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్ తెలిపారు.

## నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

నర్సంపేట : నర్సంపేట డివిజన్ పరిధిలోని మిషన్ భగీరథ (వాటర్ గ్రిడ్), ఆస్పత్రులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి చర్యలు చేపడుతున్నట్టు ఆ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) పి.తిరుపతి తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అదనపు లైన్ల, లైన్ల మరమ్మతు పనులను శనివారం ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. విద్యుత్ సరఫరా నిలిచిపోతే ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా వెంటనే పునరుద్ధరించే దిశగా పనులు పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. మిషన్ భగీరథ (వాటర్ గ్రిడ్)కు, ఆస్పత్రులకు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ సరఫరా నిలిచిపోకూడదని, ఆ దిశగా అధికారులు సమర్థవంతంగా పనులు చేయించాలని చెప్పారు.

## నేటి ఉచిత వైద్యశిబిరాన్ని వినియోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రాయపర్తి : హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తొర్రూరులో నేడు (ఆదివారం) నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని పేదలు వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హనుమకొండకు చెందిన అజరా ఆస్పత్రి నుంచి వైద్యనిపుణులు హాజరై సేవలు అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి మండలంలో ‘భూభారతి’ సదస్సులు

పర్వతగిరి : ఈనెల 3వ తేదీ నుంచి మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి చట్టంపై సదస్సులు నిర్వహిస్తామని తహసీల్దార్ వెంకటస్వామి తెలిపారు. తన కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 3న జమాల్‌పురం, సోమారం గ్రామాల్లో సదస్సులుంటాయని చెప్పారు. 4న రావూరు, బూరుగుమడ్ల, 5న రోళ్లకల్, గోపనపల్లి, 6న అన్నారం షరీఫ్, 9న కొంకపాక, వడ్లకొండ, 10న చౌటపల్లి, 11న కల్లెడ, 12న ఏనుగల్లు, 13న చింతనెక్కొండ, 16, 17 తేదీల్లో పర్వతగిరిలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. సదస్సుల అనంతరం రైతులు, ప్రజల నుంచి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తామని వివరించారు. రైతులు, ప్రజలు సమస్యలపై దరఖాస్తులు అందజేయాలని కోరారు.

## గంజాయి సేవిస్తున్న యువకుడి అరెస్ట్

మహబూబాబాద్ రూరల్ : గంజాయి సేవిస్తున్న ఓ యువకుడిని అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి 294 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నామని మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ శనివారం తెలిపారు. టౌన్ ఎస్సై బి.విజయ్ కుమార్ తన సిబ్బందితో పట్టణంలోని పాత కలెక్టరేట్ ప్రాంతంలో వాహనాల తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంపై అనుమానాస్పదంగా వెళ్తున్న ముగ్గురు యువకులను పట్టుకునేందుకు యత్నించగా ఇద్దరు పరారయ్యారని తెలిపారు. ఒకరిని అదుపులోకి తీసుకోగా 294 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. ఇందిరానగర్‌కు చెందిన సెంట్రింగ్ కార్మికుడు విష్ణు గంజాయికు అలవాటు పడినట్లు గుర్తించి కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. పరారైన ఇద్దరు యువకులు, విష్ణుకు గంజాయి విక్రయించిన గూడూరు మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన కుణాల్, నెక్కొండ మండలానికి చెందిన బబ్లుపై కేసు నమోదు చేశామన్నారు. తనిఖీల్లో క్రైం ఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ పాపయ్య, పీసీలు రమేశ్ చందర్, గౌతమ్, ఉపేందర్, నరేంద్రవర్మ, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులతో కేన్సర్



దుగ్గొండి : ర్యాలీలో డాక్టర్ ప్రకాశ్, తదితరులు



నర్సంపేట రూరల్ : మాట్లాడుతున్న అరుణ్‌చంద్ర

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాశ్

దుగ్గొండి : పొగాకు ఉత్పత్తులు వినియోగిస్తే కేన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాశ్ తెలిపారు. అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ర్యాలీలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలు అంబర్, గుట్కా, సిగరెట్, బీడీ, తదితర పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. పొగాకు ఉత్పత్తుల వినియోగంతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతం చేయాలని ఆశాకార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో వైద్యులు రవీంద్ర, అర్చన, ఆచార్య, విజయ్‌కుమార్, కిరణ్‌రాజ్, రాకేశ్, అనిల్, వసంత, హుస్సేన్, భరత్, పృధ్వీ, హెచ్‌ఈఓ సోమేశ్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

**అవగాహన పెంచుకోవాలి**

నర్సంపేట రూరల్ : పొగాకు వినియోగంతో కలిగే నష్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని భాంజీపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్ చంద్ర కోరారు. స్థానిక సబ్‌సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలలను పొగాకు పరిశ్రమలకు దూరంగా ఉంచాలని సూచించారు. డిప్యూటీ డెమో అనిల్‌కుమార్ మాట్లాడుతూ పొగాకు వల్ల క్యాన్సర్ బారిన పడి ఏటా కోట్లాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యాధికారి భావన, ఆరోగ్య పర్యవేక్షకులు రాణి, సరోజన, పండరిబాయి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీవాణి, అరుణ, వసుంధర, రాజమణి, అరుణ, రజిత, జామిన్, మల్లారెడ్డి, ఆశ కార్యకర్తలు సరోజన, కోమల, రమ, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక, మానసిక వికాసం

- వైద్యులు అరుణ్‌కుమార్, రాజు



యోగాపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

గీసుకొండ : యోగా సాధన చేస్తే శారీరక, మానసిక వికాసానికి బాటలు పడతాయని గీసుకొండ, ఎలుకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు అరుణ్‌కుమార్, రాజు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో శనివారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో వారు మాట్లాడారు. యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో యోగా ఉపయోపడుతుందని తెలిపారు. అనేక ఆరోగ్య సమస్యలకు, రుగ్మతలకు యోగా సరైన పరిష్కార మార్గమని స్పష్టం చేశారు. యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. యోగాతో కలిగే ప్రయోజనాలపై ప్రజలు చైతన్యవంతం కావాలని ఆకాంక్షించారు. ఎన్ఆర్‌హెచ్‌ఎం వైద్యురాలు రేవతి పర్యవేక్షణలో ఇన్‌స్ట్రక్టర్లు మేఘన, మహేశ్, రజిత, రవీందర్ యోగాసనాలు వేసి అవగాహన కల్పించారు.

## ఒకేసారి మూడు నెలల బియ్యం

- తహసీల్దార్ ముప్పు కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కృష్ణ

నల్లబెల్లి : రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు ఈనెలలో ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్టు తహసీల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో రేషన్ డీలర్లతో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి ఒక్కో లబ్ధిదారుకు 18 కేజీలు చొప్పున బియ్యం అందించే దిశగా ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మండలంలోని డీలర్లకు బియ్యం పంపిణీ చేయడానికి ఎంఎల్ఎస్ పాయింట్లలో ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. డీలర్లు లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న రమేశ్, నాయకులు

- కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్

నర్సంపేట : ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్‌తో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ తప్పెట రమేశ్ తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన గుగులోతు శ్రీలేఖకు రూ.60 వేల, పల్లాటి లింగమూర్తికి రూ.57 వేల, గొట్టి మల్లేశ్‌కు రూ.22 వేల, ఇందూరి శంకర్‌కు రూ.19 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను రమేశ్ శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. పేద కుటుంబాలు అనారోగ్యం బారిన పడి ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుని ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థికసాయం అందిస్తోందని తెలిపారు. పేదలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి, సీనియర్ నాయకుడు ఇందూరి రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేశ్, నాయకులు దేనబోయిన ఎల్లయ్య, హుస్సేన్, కొత్తగట్టు రాజయ్య, తలబోయిన దేవయ్య, నమిండ్ల అగ్ని, తప్పెట అఖిల్, మైదం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రసాయనాల వాడకం తగ్గించాలి

- వరంగల్ ఆర్‌ఏఆర్‌ఎస్ శాస్త్రవేత్త వీరన్న



మాట్లాడుతున్న డాక్టర్ కన్నబాబు

దుగ్గొండి: రైతులు పంటల సాగులో రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని వరంగల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం పత్తి విభాగం శాస్త్రవేత్త వీరన్న సూచించారు. మండలంలోని మల్లంపల్లి రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలన్నారు. విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రవణ్‌కుమార్, ఏఓ మాధవి, ఏఈఓ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

**క్రిమి సంహారక మందులతో నేల కలుషితం**

పర్వతగిరి : అధిక దిగుబడుల కోసం ఎరువులు, పురుగు మందులను ఇష్టారీతిన వినియోగిస్తుండడంతో నేల కలుషితమవుతోందని తృణ ధాన్యాల పరిశోధనా విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కన్నబాబు తెలిపారు. మామునూరు కేవీకే ఆధ్వర్యంలో మండలంలోని గుగులోతుతండాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంతో నేల సురక్షితంగా ఉంటుందని, ఎక్కువ దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో కేంద్రీయ మెట్ట పంటల శాస్త్రవేత్త నిర్మల, కేవీకే శాస్త్రవేత్త సౌమ్య, హర్ష, స్థానిక మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.